HAPPY Holi

ఆంధ్రజ్యోతి

రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.34 | సహర్: 4.54 (మంగళవారం)

ANDHRAJYOTHY



సూర్యాపేట

5

సోమవారం 25 మార్చి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కినెలెస్
యాదాద్రి	రూ.140	203	231
సూర్యాపేట	రూ.130	190	220
నల్లగొండ	రూ.146	210	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 37.5 | కనిష్ఠం 24.2

ఆరు దశాబ్దాలుగా కృష్ణమ్మ పరవళ్లతో పునీతమైన నేల.. ఎప్పుడూ నిండుకుండలా దర్శనమిచ్చే నీటి వనరులు.. పచ్చని పంటలతో తివాచీ పరిచినట్లు కనిపించే దృశ్యాలు.. అటువంటి సాగర్ ఆయకట్టు ఒక్క ఏడాది ఏర్పడిన వర్షాభావంతో నేడు ఎడారిగా మారింది. చెరువులు బీటలువారాయి. బోరు బావులు ఎండిపోవడంతో పంటల సాగు కష్టంగా మారి అన్నదాతకు నష్టాన్ని మిగిల్చాయి.

- మిర్యాలగూడ (వ్యవసాయం)

ఏడాదిలోనే బీటలువారిన మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ చెరువు



ఏడాదికే ఎడారి



ఆయకట్టులో నీరు లేని బావి



ఆయకట్టులో ఎడారిగా మారిన సాగు భూమి

» బీటలువారిన చెరువులు » ధ్వంసమైన నీటి వనరులు » దశాబ్దాలుగా పర్యవేక్షణ కరువు » సాగర్ ఆయకట్టు పరిస్థితి దయనీయం

సాగర్ ఆయకట్టు చరిత్రలో 2001-04లో వర్షాలు లేక వరుసగా మూడేళ్ల కరువు ఏర్పడింది. రైతన్నలు ఆ కాలంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయి. తాగు నీటికి సైతం కొరత ఏర్పడింది. ఆతరువాత ఈ ఏడాది అటువంటి చరిత్ర పునరావృతం అయింది. సాగర్ ఆయకట్టులో ఎన్నడూ లేని విధంగా ఏడాదికే ఇంత కరువు పరిస్థితులు ఏర్పడటానికి కారణం ఏమిటి అనే ప్రశ్న అందరిలో మెదులుతోంది. ఏటా వరుణుడు కరుణిస్తే తప్ప అన్నదాత అడుగు ముందుకు వేసే పరిస్థితి లేదు.ప్రభుత్వాలు నీటి నిల్వలపై శ్రద్ధ చూపకపోవడమే అందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

నీటి విడుదలలో ప్రణాళిక లేక

గతంలో సాగర్ ప్రాజెక్టు ఒక సారి నిండితే నిత్యం కాల్వలకు నీటి విడుదల చేసినా వానాకాలం, యాసంగి పంటలతో పాటు మరో పంటకు నీటి నిల్వలు మిగిలి ఉండేవి. ఐదేళ్లగా వరుసగా అన్ని పంటలకు ఆరుతడులు ఇస్తున్నా, ఒక్క ఏడాదికే నీటి నిల్వలు పూర్తిస్థాయిలో పడిపోతున్నాయి. ప్రధానంగా నీటి విడుదలలో సరైన ప్రణాళిక లేకపోవడంతో సాగు నీరు ఎక్కువ మొత్తంలో వృథా అవుతోందని నిపుణులు భావిస్తున్నారు. సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మేజర్లు, మైనర్ కాల్వలు మరమ్మతులకు గురికావడంతో నీటి ప్రవాహం మందగించినా వాటి సామర్థ్యానికి మించి నీటిని అధికంగా విడుదల చేయాల్సి వస్తోంది. వరద కాల్వలు ఆనవాళ్లు కోల్పోవడంతో విడుదల చేసిన నీరంతా పంటలకు గాక వాగుల పాలవుతోంది. నీటి విడుదల సమయంలో కేవలం అనుముల సమీపంలోని అహల్య వాగుకు సుమారు నిత్యం 3-4వేల క్యూసెక్కుల నీరు వృథాగా వెళ్తోంది. ఆ నీరంతా చివరకు సాగర్ ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న కృష్ణానదికే చేరి సముద్రం పాలవుతోంది. నాన్ ఆయకట్టు ప్రాంతంలో ప్రవహించే వరద కాల్వలు కబ్జాలకు గురి కావడంతో నీటి ప్రవాహాలు దారి తప్పుతున్నాయి. చెరువులు, కుంటలు కొంత మేర నిండుతున్నా, నిల్వ సామర్థ్యం ఉండటం లేదు.

ఆయకట్టులో బోర్ల మోత

ఆయకట్టు చరిత్రలో ఈ ఏడాది అత్యధికంగా రైతులు వేల సంఖ్యలో బోర్లు వేశారు. బావులు పూర్తి స్థాయిలో ఎండిపోవడంతో రైతులు బోర్లను ఆశ్రయించారు. సాధారణంగా 200 అడుగుల లోతు వరకు ఆయకట్టులో నీటి లభ్యత ఉంటుంది. ఆ తరువాత ఎంత లోతు వేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. ఈ ఏడాది సుమారు 400 అడుగులు లోతు బోరు వేసినా నీటి జాడ లేక పోవడంతో రైతులు లక్షల రూపాయలు వెచ్చించి తీవ్రంగా నష్టపోయారు. భవిష్యత్‌లో వర్షాలు పడకపోతే భూగర్భ జలాల పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నీటి వనరుల విధ్వంసం

పూర్వ కాలంలో వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ప్రతీ గ్రామానికి వందల ఎకరాల విస్తీర్ణంలో పెద్ద చెరువులు ఉండేవి. ప్రతీ నీటి చుక్కను వినియోగించుకుని పంటల సాగు చేసే వారు. రెండు సంవత్సరాలు వరుసగా వర్షాలు లేకపోయినా సాగు, తాగు నీటి కొరత ఉండేది కాదు. ప్రజలే నీటి వనరులను రక్షించుకునేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తరువాత వరుసగా ఆరు దశాబ్దాలుగా కాల్వలకు నీటి విడుదల జరుగుతుండటంతో చెర్వులను పాలకులు పట్టించుకోలేదు. చెరువులకు తూములు లేకపోవడంతో పాటు కట్టల స్థాయి తగ్గిపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్టే వృథాగా బయటికి వెళ్తోంది. కనీస మరమ్మతులు చేపట్టక పోవడంతో చెరువుల విధ్వంసం మొదలైంది. ప్రతీ గ్రామంలో వందలాది ఎకరాల చెరువులు కబ్జాలకు గురై సాగు భూములుగా మారాయి. ఆయకట్టులో పంట భూములకు విపరీతమైన ధరలు పెరగడమే చెరువుల కబ్జాకు కారణంగా నిలిచింది. త్రిపురారం మండలంలోని బెజ్జికల్ గ్రామానికి తూర్పు, పడమర దిక్కులో 70 ఎకరాల విస్తీర్ణంలో రెండు చెరువులు ఉన్నాయి. సుమారు 20 ఏళ్ల క్రితమే చుట్టూ ఉన్న రైతులు చెరువు భూములు కబ్జా చేసి పంట భూములుగా మార్చారు. ఆ భూముల్లోనే బావులు తీశారు. తూములు ధ్వంసం చేశారు. దాని ఫలితంగానే ఈ ఏడాది ఆ గ్రామంలో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటాయి. బోర్లు బావులు ఎండిపోయాయి. సుమారు 300 ఎకరాల్లో వరి పంటలు నిలువునా ఎండిపోయాయి. గ్రామంలోని తాగు నీటి బోరు బావులు సైతం ఎండిపోయాయి. ఆయకట్టులో ప్రతీ గ్రామంలో చెరువులు ఆనవాళ్లు కోల్పోవడంతో నీటి నిల్వలకు వసతి లేక ఈ ఏడాది తీవ్రమైన కరువు కాటకాలు ఏర్పడ్డాయి. రెండు దశాబ్దాల క్రితం కొన్ని ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు నిర్మించినా ప్రస్తుతం వాటి ఆనవాళ్లు లేకుండా పోయాయి. నీటి వనరులను రక్షించుకోవాల్సిన బాధ్యతను మరిచిన వారే వాటి విధ్వంసానికి పాల్పడుతుండటంతో చివరికి కరువు కాటకాలను ఎదుర్కోవాల్సి వస్తోంది.

ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టాలి



వాతావరణ మార్పులతో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతీ నీటి చుక్కను ఒడిసి పట్టడానికి శ్రద్ధ వహించాలి. చెరువులు వంటి నీటి వనరులను పటిష్ఠపరచాలి. సాగు,తాగు నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భవిష్యత్‌లో నీటి కొరత రాకుండా ప్రభుత్వంప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి.

- హరిందర్, పర్యావరణవేత్త, నల్లగొండ

నీటి వనరులను ఇలా పరిరక్షించాలి..

- ప్రతీ గ్రామంలోని చెరువులు, కుంటలను పూర్తి స్థాయిలో సర్వే చేసి కబ్జాలను తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలి.
- చెర్వు కట్టలను, తూములకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలి. పూడికలు తొలగించాలి.
- చిన్న వాగులు ఉన్న ప్రాంతంలో సాగు నీరు వృథాగా పోకుండా చెక్‌డ్యాంలు నిర్మించాలి.
- సాగర్ కాల్వలను పూర్తి స్థాయిలో ఆధునీకరించాలి. దీంతో నీటి వృథాను అరికట్టవచ్చు.
- చెరువుల సంరక్షణకు గ్రామాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలి.
- ఆయకట్టులో ప్రతీ చెరువును నీటితో నింపేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి.
- నీటి వనరులను విధ్వంసం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.

పాతాళానికి భూగర్భ జలాలు




యాదగిరిగుట్ట రూరల్: ఆరుగాలం శ్రమించి, అప్పు తెచ్చిపెట్టి పండించిన పంటలు చేతికందే దశలో ఎండి రైతు కంట కన్నీరు మిగులుస్తున్నాయి. గత అక్టోబరు నుంచి వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో కళ్ల ముందే ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు నానాతంటాలు పడుతున్నారు. యాదగిరిగుట్ట మండలంలో 12,400 ఎకరాల్లో రైతులు వరి సాగుచేశారు. వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఆగి ఆగి పోస్తున్నాయి. ఫలితంగా పంటకు సరిపడా నీరందక ఎండుతున్నాయి. ఇప్పటి వరకు అధికారుల అంచనా మేరకు సుమారు 310 ఎకరాల్లో వరి ఎండినట్టు చెబుతున్నారు. ఎకరానికి రూ.20వేల చొప్పున సుమారు రూ.62లక్షలను రైతులు నష్టపోయినట్టు సమాచారం. దాతరుపల్లి పంచాయతీ గొల్లగుడిసె గ్రామంలో చుక్కల స్వామి సాగుచేసిన 3ఎకరాల వరిలో సుమారు ఎకరం ఎండింది. అదే గ్రామానికి చెందిన గుండ్లపల్లి వేణు సాగుచేసిన 2ఎకరాల్లో అరెకరం, చుక్కల మల్లేశం సాగుచేసిన 2ఎకరాల్లో అరెకరం ఎండిపోయింది. మల్లేశం ఎకరంన్నర పంటను కాపాడుకునేందుకు రోజూ ఐదు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నాడు. ఒక్కో ట్యాంకర్‌కు రూ.600 చొప్పున రూ.3వేలు వ్యయం అవుతోందని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. మరో 20రోజులకు రూ.66వేల పెట్టుబడి పెట్టే స్థితిలో లేనని అతడు ఆందోళన చెందుతున్నాడు.

పంట కళ్లముందే ఎండుతోంది



వేల రూపాయల పెట్టుబడి పెట్టి వరి సాగుచేస్తే చివరి దశలో కళ్లముందే ఎండుతోంది. ట్యాంకర్లతో నీరు తెచ్చి పంట కాపాడుకునే ఆర్థిక పరిస్థితి లేదు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- గుండ్లపల్లి వేణు, రైతు



నీరులేక వెలవెలబోతున్న ముదిమాణిక్యం

మిర్యాలగూడ: చాళుక్యుల కాలంలో నౌకా వాణిజ్య కేంద్రంగా బాసిల్లిన ముదిమాణిక్యం ఓడరేవు ప్రాంతం నేడు నీరు లేక నడకకు ఆలవాలంగా మారింది. కృష్ణానది తీరంలో 389 ఏళ్ల క్రితం నాటి పురాతన ఓడరేవుగా అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం ప్రసిద్ధి చెందింది. ఈ ఏడాది కృష్ణమ్మ ఎగువ ప్రాంతంలో సరైన వర్షాలు లేక నాగార్జునసాగర్ జలాశయానికి వరద రాక లేదు. ఫలితంగా సాగర్ డెడ్ స్టోరేజీకి చేరువలో ఉంది. దీంతో కృష్ణా నదిలో నీరు పూర్తిగా తగ్గిపోవడంతో మోకాళ్లలోతు నీళ్లలో ఆంధ్రా తీర ప్రాంతం వైపు కూలీలు, గొర్రెల కాపరులు నడిచి వెళ్తున్నారని ముదిమాణిక్యం గ్రామస్థులు చెబుతున్నారు.

తోటలకు ట్యాంకర్లే దిక్కు

ఎండుతున్న పండ్ల తోటలు కాపాడుకునేందుకు రైతుల పాట్లు

రాజాపేట: రోజురోజుకూ భూగర్భ జలాలు పడిపోతుండటంతో తోటలను కాపాడుకునేందుకు రైతులు నానాపాట్లు పడుతున్నారు. బోర్లు, బావుల కింద సాగు చేసిన పంటలు, పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. భూగర్భజలాలు 120 నుంచి 150 అడుగుల లోతుకు చేరాయి. రాజాపేట మండలంలో 1,660 హెక్టార్లలో వరి సాగుచేయగా నీటి ఎద్దడితో బొందుగుల, చల్లూరు, జాల, కుర్రారం గ్రామాల్లో పంటలు ఎండుతున్నాయి. వరి పైరు మరో 15, 20రోజుల్లో పాలుకట్టేదశలో ఉండగా,పంటలు ఎండుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన మామిడి, బత్తాయి, సపోట తోటలు నీరు లేక ఎండిపోతున్నాయి. నీరందక మామిడి పిందెలు ఎండ వేడిమికి రాలిపోతున్నాయి. మండలంలోని చల్లూరు గ్రామంలో వంచ వీరారెడ్డి సాగు చేసిన మామిడి, పామాయిల్ తోటలు ఎండిపోతుండడంతో ట్యాంకర్లతో నీటిని పోసి కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు. పంటలు నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



రాజాపేట మండలంలో ట్యాంకర్లతో మామిడి చెట్లకు నీరుపోస్తున్న కూలీ



కామదహనం నిర్వహిస్తున్న ప్రజలు

నేడు హోలీ

ఉత్సాహంగా కామ దహన వేడుకలు


భువనగిరి టౌన్, మార్చి 24: రంగుల పండుగ హోలీని జిల్లాలో నిర్వహించేందుకు చిన్నా పెద్ద సిద్ధమయ్యారు. గ్రీష్మరుతువు ఆరంభంలో, వసంత రుతువు చివరలో ఫాల్గుణ మాసం పౌర్ణమినాడు కామదహనం చేసి మరుసటి రోజు రంగులు చల్లుకొని హోలీ నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 17వ తేదీ నుంచే పిల్లలు, మహిళలు కాముడి ఆట ఆడుతూ ఆలరించారు. ఆదివారం రాత్రి కామదహనాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో స్థానిక యువత ఊరేగింపులు నిర్వహించి కట్టెలు, పిడకలు తదితర సామగ్రి పోగు చేసి చౌరస్తాల్లో కామదహనం నిర్వహించారు. సంప్రదాయ రీతిలో పూజలు చేశారు. అలాగే సోమవారం హోలీ వేడుకలకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. వసంత రుతువుకు గుర్తుగా, హిందువుల పురాణ విశ్వాసాల మేరకు హోలీని సంబురంగా జరుపుకోనున్నారు. రంగులను చల్లుకుంటూ వేడుకల్లో మునిగి తేలేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే సహజ రంగులు మాత్రమే వాడాలని, హాని చేసే రసాయన రంగులకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రంజాన్ మాసం కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు జిల్లా అంతటా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

సంప్రదాయ రంగులు ఆరోగ్యకరం : ఎస్పీ

సూర్యాపేటక్రైం: హోలీ సందర్భంగ ప్రతీ ఒక్కరు సంప్రదాయ రంగులు వినియోగించాలని, అవే ఆరోగ్యకరమని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. ప్రజలంతా కలిసి ప్రశాంత వాతావరణంలో హోలీ నిర్వహించాలన్నారు. యువత విచ్చలవిడిగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావొద్దన్నారు. నీటి ప్రవాహం, లోతైనా నీటి ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దని సూచించారు. పండుగల వేళ ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



కళ్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు



మట్టపల్లిలో భక్తవత్సలుడికి గరుడోత్సవం

మఠంపల్లి,మార్చి 24: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మట్టపల్లి లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో ఆదివారం రాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసింహుడి నిత్యకల్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం,నిత్యార్చనలు కొనసాగాయి. అనంతరం ఆలయ సంప్రదాయప్రకారం ఆర్జిత కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం హోమాదికాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణ మూర్తులను పరిణయోత్సవ వేదికపై ప్రతిష్ఠించి పుణ్యాహవాచనం చేశారు. పాదప్రక్షాళన, మధుపర్క పూజలు నిర్వహించారు. మాంగల్యధారణ, యజ్ఞోపవీత ధారణ నిర్వహించి కల్యాణ తంతుని పూర్తిచేశారు.అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ తిరువీధుల్లో స్తంభోద్భవుడిని ఊరేగించి దేవతమూర్తులను ఆలయ ప్రవేశం చేయించారు. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా పసుపు, కుంకుమ మహోత్సవం

మండలంలోని బక్కమంతులగూడెంలోని త్రివేణినగర్‌లో కొలువైన గోపయ్య సమేత లక్ష్మీతిరపతమ్మ అమ్మవారి దేవాలయంలో ఆదివారం పసుపు, కుంకుమార్చనలు వైభవంగా కొనసాగాయి.సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం దాతల సహకారంతో మహాన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిలివేరు నాగేశ్వరావు, నాయకులు బేత అంకిరెడ్డి, సోమిరెడ్డి గోవిందరెడ్డి, గంగసాని ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

ధర్మాపురం గ్రామస్థులకు మెరుగైన వైద్యం : డీఎంహెచ్‌వో

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

పెన్‌పహాడ్, మార్చి 24: ధర్మాపురం గ్రామస్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.కోటాచలం అన్నారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో 'డెంగీతో మంచంపట్టిన ధర్మాపురం' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తగిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, హెచ్‌ఈవో డాక్టర్ చంద్రశేఖర్ రాజు, వైద్య సిబ్బందితో కలిసి గ్రామాన్ని డీఎంహెచ్‌వో కోటాచలం సందర్శించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, వైద్య సిబ్బందితో గ్రామంలోని 370 ఇళ్లలోని కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. జ్వరం, అనారోగ్యంతో బాధపడుతున్న గుండు రామన్న, గుండు అనసూర్య, సాలం వీరమ్మ, సాలం అంజయ్య, గుండు సోమమ్మ, గుండు విజయలక్ష్మి రక్త నమూనాలను సేకరించి, సూర్యాపేట జనరల్ ఆసుపత్రి ల్యాబ్‌కు పంపామన్నారు. మంగళవారం నాటికి రిపోర్టులు వస్తాయని, రోగ నిర్ధారణ అయ్యాక మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ధర్మాపురం గ్రామంలో ఈ నెల 24 నుంచి 27 వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి సాహితి, పీహెచ్‌సీ వైద్యాధికారి స్రవంతి, హెచ్‌ఈవోలు చంద్రశేఖర్‌రాజు, శ్రీనివాస్, సైదులు, పాల్గొన్నారు.



ధర్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రోగుల వివరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం



నిబంధనలు బేఖాతర్

» హెచ్ఎండీఏ అనుమతుల్లేకుండా ప్లాట్ల విక్రయం

» భూముల ధరలకు రెక్కలు రావడంతో మారుతోన్న పాత లేఅవుట్ల స్వరూపం

భూముల ధరలకు రెక్కలు రావడంతో భూస్వరూపాలను మార్చి వేస్తున్నారు. గతంలో లేఅవుట్ చేసి ప్లాట్లు విక్రయించిన భూములను వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. అదే వ్యవసాయ భూమిని, వ్యవసాయేతర (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్‌మెంట్) భూమిగా మారుస్తూ కొత్తగా లేఅవుట్లను చేస్తున్నారు. హెచ్ఎండీఏ నిబంధనలు ఉల్లంఘించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

•7లో..

WALK - IN - INTERVIEW

ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు.

ఆంధ్రజ్యోతి

డివిజన్ సేల్స్ రిప్రజెంటెటివ్స్ (SR's)

నల్లగొండ, నకిరేకల్, చౌటుప్పల్

అభ్యర్థి తన డివిజన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్స్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హతఇంటర్‌మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును. పై అర్హతలు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు

ఇంటర్వ్యూ తేది: 26-03-2024 ఉ|| 10:00 నుండి మ|| 2 గంటలు వరకు

ఇంటర్వ్యూ స్థలము : సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి కార్యాలయం,
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వేనెం. 1617,
అద్దంకి బైపాస్‌రోడ్, AMRP కెనాల్ వద్ద,
ఆర్జాలబావి గ్రామము, నల్లగొండ.

సెల్: 9985411394

ఉమ్మడి జిల్లాలో రూ.3.16లక్షల పట్టివేత

కేతేపల్లి, మద్దిరాల, పెన్‌పహాడ్, మార్చి 24: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో జిల్లావ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఆదివారం అధికారులు రూ.3.16లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి పరిధిలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. వారం రోజులుగా కొర్లపహాడ్ గ్రామశివారులో గల జీఎమ్మార్ టోల్ ప్లాజా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసిన పోలీసులు విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న కార్లు, ఆర్టీసీ బస్సులను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం విజయవాడ వైపు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఖమ్మం డిపోకు చెందిన బస్సులోని ప్రయాణికులను తనిఖీ చేయగా, ఇరువురి వద్ద రూ.1.60 లక్షలు పట్టుబడింది. వారి వద్ద ఈ డబ్బు లావాదేవీల ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

● మద్దిరాల మండల పరిదిలోని కుంటపల్లి చెక్ పోస్ట్ వద్ద రూ.60వేల నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ మధునాయుడు, పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం క్రాస్‌రోడ్డు వద్ద, రూ.96వేలు పట్టుకున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. నగదు సీజ్ చేసినట్లు వారు తెలిపారు. సంబంధిత పత్రాలు తెచ్చి నగదు తీసుకెళ్లవచ్చన్నారు.

హోలీ వేడుకలకు 'ముప్పారం' దూరం

నిడమనూరు, మార్చి 24: నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో మాత్రం ప్రజలు హోలీ వేడుకలకు దూరంగా ఉండటం ఏళ్ల తరబడిగా ఆనవాయితీగా వస్తోంది. రోజంతా ఆధ్యాత్మికంగా గడిపి భక్తి పారవశ్యంలో మునిగి ఉంటారు. ఆలయంలో పూజలు చేస్తారు. హోలీ పండుగ రోజున శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తిరుకల్యాణం నిర్వహిస్తారు. వందల ఏళ్ల చరిత్ర కలిగి ఉన్న గ్రామంలోని పురాతన అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఏటేటా వైభవంగా నిర్వహిస్తారు. ఆలయంలో ఆరు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి తిరుకల్యాణం మాత్రం హోలీ పండుగ రోజునే చేయడం వందల ఏళ్ల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ఉదయం స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహాఅన్నదానం నిర్వహించనున్నారు. దీంతో ఆ గ్రామస్థులు హోలీ వేడుకలకు దూరంగా ఉండి, శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణంలో పాల్గొంటారు. ప్రతి ఏటా హోలీ రోజున ఘనంగా నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమానికి ముప్పారంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కూడా అధిక సంఖ్యలో తరలివస్తారు.

హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏంజెలార్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎంబి సోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
జిఐఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షెహన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్
డిఏస్ఎల్ మాల్ - ఉప్పల్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

హోలీ శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

హోలీ శుభాకాంక్షలతో
ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏంజెలార్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎంబి సోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
జిఐఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | షా షెహన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఏస్ఎల్ మాల్ - ఉప్పల్ | జె.పి.సినిమాస్ - చందానగర్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ మరియు మీ అభిమాన థియేటర్లలో
SBK FILMS - 9849761038/9652052424

హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA 7799090708

హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00

హోలీ శుభాకాంక్షలతో విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm | ఏంజెలార్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.20pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 3.30,9.30
ఏషియన్ సినీమార్ - ఆర్.సి.పురం 10.45pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంలో దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BHUVANESHWARI PICTURES

హోలీ శుభాకాంక్షలతో ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఆర్టి 70ఎంఎం ఎ/సి - సంఫోనీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

హోలీ శుభాకాంక్షలతో విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

HEART - WARMING ENTERTAINER హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి



DISTRIBUTION BY PVR INOX PICTURES

హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

ప్రేక్షకులు మెచ్చిన చిత్రం నేడే చూడండి
హోలీ శుభాకాంక్షలతో



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm | జిఐఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎఎంబి సోమ - మల్లాపూర్ 1.15pm | నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
NTR CINEMAS 9030161717

యాదగిరిక్షేత్రంలో భక్తుల కోలాహలం

» ధర్మదర్శనానికి మూడు గంటలు » వీఐపీ టికెట్ దర్శనానికి గంట సమయం
» ఏసీలు పనిచేయక ఇబ్బందులు పడిన భక్తులు » శాస్త్రోక్తంగా నిత్య పూజలు



యాదగిరికొండపై భక్తుల సందడి

భువనగిరి అర్బన్, మార్చి 24: యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. ఉచిత దర్శనానికి మూడు గంటలు, వీఐపీ టికెట్ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. క్యూకాంప్లెక్స్‌లోని ఏసీలు పనిచేయకపోవడంతో ఉక్కపోతతో భక్తులు ఇబ్బందులుపడ్డారు. చిన్నారులకు కొంత మంది చిన్న చిన్న ఫ్యాన్ల గాలి ద్వారా ఉపశమనం కలిగించారు. అధిక సంఖ్యలో భక్తులు వాహనాలపై రావడంతో కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశం పూర్తిగా నిండిపోయింది. ప్రధానాలయం, తిరువీధులు, ప్రసాదాల కౌంటర్ల వద్ద భక్తులతో రద్దీ కన్పించింది. సూర్య ప్రతాపానికి తాళలేక భక్తులు కొండపై పరుగులు తీశారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాత సేవతో స్వామి అమ్మవారలను మేల్కొలిపిన అర్చకులు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో చేపట్టారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణ పర్వాలు వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయానికి అనుబంధంగా కొనసాగుతున్న పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. 30వేల మంది భక్తులు లక్ష్మీనృసింహుడిని దర్శించుకోగా, వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.55,38,896 ఆదాయం సమకూరిందని ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. రద్దీ దృష్ట్యా భక్తుల ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈవో ఏ.భాస్కర్‌రావు పర్యవేక్షించారు. దర్శన క్యూలైన్లలో భక్తులను సకాలంలో పంపేందుకు సిబ్బందికి సూచనలు చేశారు. ప్రసాద తయారీ కేంద్రాన్ని పరిశీలించి ప్రసాదాల తయారీ, ప్యాకింగ్ విధానంతోపాటు కౌంటర్ల వద్ద భక్తుల రద్దీని క్రమబద్ధీకరించారు. స్వామివారిని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దర్శించుకున్నారు.

చలువ పందిళ్ల ఏర్పాటు

వేసవి దృష్ట్యా యాదగిరికొండపై భక్తుల ఉరుకుల, పరుగులు కనిపించాయి. కాళ్లు కాలుతుండటంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు తగిన చర్యలు చేపట్టినప్పటికీ వేసవి తాపానికి భక్తులు తట్టుకోలేకపోతున్నారు. పట్టాలను ఏర్పాటు చేసి వాటిపై వాటర్ ట్యాంకర్‌తో నీటిని చల్లారు. కాగా రద్దీ దృష్ట్యా చలువ పందిళ్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

26న హుండీ కానుకల లెక్కింపు

లక్ష్మీనృసింహుడిని దర్శించుకున్న భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను ఈ నెల 26వ తేదీన లెక్కించనున్నట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. ఉదయం 7గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు.

సూర్యాపేటలో నవజాత శిశువు మృతి

● వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబసభ్యుల ఆందోళన



సూర్యాపేట మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆందోళన చేస్తున్న కుటుంబసభ్యులు

సూర్యాపేట సిటీ, మార్చి 24: సూర్యాపేట జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నవజాత శిశువు మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపిస్తూ శిశువు కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. బాధితుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట రూరల్ మండలం బాలెంలకు చెందిన కళ్లపెల్లి సంపత్ భార్య యోగితను మూడో కాన్పు నిమిత్తం ఈ నెల 22వ తేదీన సూర్యాపేటలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. శనివారం యోగితకు శస్త్రచికిత్స చేయగా మగ శిశువు పుట్టిందని, టీకా వేయించాలని వైద్యులు తల్లిదండ్రులకు సూచించారు. దీంతో సంపత్ శిశువును మాతా శిశు కేంద్రానికి సమీపంలో ఉన్న జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి టీకా వేయించాడు. ఆ రోజు శిశువు బాగానే ఉన్నాడు. ఆదివారం శిశువు బాగా ఏడుస్తుండటంతో వైద్యులను సంప్రదించగా, టీకా వేసినందున ఏడుస్తున్నాడని, ఏమీకాదని తండ్రికి సర్దిచెప్పారు. మరోసారి శిశువును వైద్యుల దగ్గరకు తీసుకువెళితే, పరిశీలించిన వైద్యులు శిశువు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. దీంతో ఆగ్రహించిన శిశువు తండ్రి, కుటుంబ సభ్యులు సకాలంలో వైద్యం అందించనందునే చనిపోయాడని ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. సూర్యాపేటకు చెందిన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు వారికి మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట పట్టణ సీఐ చంద్రశేఖర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి చేరుకుని వారితో మాట్లాడారు. అయినా వారు ఆందోళన కొనసాగించడంతో సీఐ, సిబ్బందితో కలిసి ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై జనరల్ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ అనసూయను వివరణ కోరగా, శిశువు మృతికి సంబంధించిన వివరాలు తనకు పూర్తిగా తెలియదన్నారు. సమాచారం అందిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

మేళ్లచెర్వు, మార్చి 24: సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలో ఈ నెల 19వ తేదీన జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపాలెం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన షేక్ షంసీర్‌కు, మండల కేంద్రానికి చెందిన గోపిశెట్టి శంకర్‌కు భూతగాదాలతో పాటు వ్యక్తిగత విభేదాలు ఉన్నాయి. మేళ్లచెర్వులోని శివాలయం సమీపంలోని పంచర్ దుకాణం వద్ద ఈ నెల 19వ తేదీ సాయంత్రం షంసీర్ కూర్చొని ఉండగా, శంకర్ అతడిపై గొడ్డలితో దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన షంసీర్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. షంసీర్ సోదరుడు రసూల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడు శంకర్‌ను ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వైన్స్‌లో చోరీ : నగదు అపహరణ

తుర్కపల్లి, మార్చి 24: యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని దుర్గ వైన్స్‌లో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారని ఎస్ఐ తకీయొద్దీన్ తెలిపారు. తుర్కపల్లి-కుషాయగూడ ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న దుర్గవైన్స్‌లో గుర్తు తెలియని దుండగులు షట్టర్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు. వైన్స్ షాపులో ఉన్న రూ.3.45లక్షలు అపహరించుకుపోయారు. వైన్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీ ఆధారంగా ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుందని తెలిపారు. కాగా వైన్స్ సిబ్బంది ఉదయం షాపు దగ్గరకు వచ్చే సరికి షట్టర్ ఓపెన్ చేసి ఉంది. దీంతో షాపులో చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఎస్ఐ తకీయొద్దీన్ సిబ్బందితో వెళ్లి వైన్స్‌లో జరిగిన దొంగతనానికి సంబంధించిన వివరాలను సేకరించారు. క్లూస్ టీంతో దర్యాప్తు చేయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిబంధనలు బేఖాతర్

» హెచ్ఎండీఏ అనుమతుల్లేకుండా ప్లాట్ల విక్రయం » భూముల ధరలకు రెక్కలు రావడంతో మారుతోన్న పాత లేఅవుట్ల స్వరూపం » పట్టా భూమిగా మార్చి.. తిరిగి లేఅవుట్ » లబోదిబోమంటున్న ప్లాట్ల యజమానులు » బీబీనగర్‌లో వెలుగులోకి వచ్చిన అక్రమ లేఅవుట్ » ప్రభుత్వ ఆదాయానికి గండి

భూముల ధరలకు రెక్కలు రావడంతో భూస్వారూపాలను మార్చి వేస్తున్నారు. గతంలో లేఅవుట్ చేసి ప్లాట్లు విక్రయించిన భూములను వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. అదే వ్యవసాయ భూమిని, వ్యవసాయేతర (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్‌మెంట్) భూమిగా మారుస్తూ కొత్తగా లేఅవుట్లను చేస్తున్నారు. హెచ్ఎండీఏ నిబంధనలు ఉల్లంఘించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు మండలాల్లో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో గతంలో పాత లేవుట్‌లలో కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు లబోదిబోమంటున్నారు.

– (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అక్రమలేవుట్

బీబీనగర్ మండల కేంద్రంలోని సర్వే నెం.222, సర్వే నెం.223లో 10.01ఎకరాల్లో మౌంట్ వ్యూ ఎన్‌క్లేవ్ పేరిట 1992లో గ్రామపంచాయతీ లేఅవుట్‌చేసి 442 వరకు ప్లాట్లను రూపొందించారు. ఒక్కో ప్లాటు 250 గజాలు, రోడ్లు 60 ఫీట్లవరకు నిర్మించారు. ఈ లేఅవుట్‌కు సంబంధించి 1993లో భువనగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్లాట్లు రిజిస్ట్రేషన్లు (డాక్యుమెంట్ నెంబర్ 1233/93) కూడా అయ్యాయి. పలు ప్రాంతాలకు చెందిన వారు 32 సంవత్సరాల క్రితం వీటిని కొనుగోలు చేశారు. కాగా, పాత లేఅవుట్లను పూర్తిగా మార్చి, కొత్తగా లేఅవుట్‌లను రూపొందించి ఇళ్ల నిర్మాణాలు ఇక్కడ చేపడుతుండటంతో ప్లాట్ల కొనుగోలుదారులు అవాక్కవుతున్నారు. బీబీనగర్‌లో దండమూడి అవనీంద్రకుమార్ 1992లో రూపొందించిన లేవుట్‌లోని 8.01 ఎకరాలను ఆయన కుమారుడు దండమూడి హరీష్ కుమార్ పేరుపై సేల్‌డీడ్ (9509/2018)చేశారు. 2019ఫిబ్రవరి 20న రెవెన్యూ అధికారులు పిన్నింటి శ్యామలమ్మ పేరుపై దీనికి పట్టాదారు పాసుపుస్తకాలను జారీచేశారు. ఈ భూమిపై పిన్నింటి శ్యామలమ్మ నాలా కన్వర్షన్ చేసుకున్నారు. అయితే నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిని మార్చిన తర్వాత హెచ్ఎండీఏ సాంకేతిక అనుమతితో లేఅవుట్ అనుమతి పొందాల్సి ఉంటుంది. హెచ్ఎండీఏ, గ్రామపంచాయతీకి ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించకుండా... ఎలాంటి అనుమతులే లేకుండా నూతనంగా లేఅవుట్‌ను రూపొందించి నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను విక్రయించారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడింది. గతంలో 250 గజాలు ఉన్న ప్లాట్లను 120 నుంచి 150 గజాల వరకు మార్చారు. 60 ఫీట్ల రోడ్డును 40 ఫీట్లకు తగ్గించారు. దీనిపై హెచ్ఎండీఏ, గ్రామపంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాగా, గతంలో రూపొందించిన లేఅవుట్ నమూనాలు కన్పించకపోడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు లబోదిబోమంటున్నారు. పాత లేఅవుట్ ప్రకారం తమ ప్లాట్లు కన్పించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దానికి సంబంధించిన పూర్తి భూస్వరూపం మారడంతో యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం కోసం యాజమానులు రోడ్డెక్కే పరిస్థితి నెలకొంది.

ఒక్కరి పేరుపైనే 60 ఇళ్లు ఆన్‌లైన్‌లోకి..

సర్వేనెంబర్ 223/ఆ లో హెచ్ఎండీఏ నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్‌ను ఏర్పాటుచేసి, ప్లాట్లను విక్రయించారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీకి ఒక్క రూపాయి కూడా పన్నులు చెల్లించకుండానే యథేచ్ఛగా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. విచిత్రమేమంటే నాలా కన్వర్షన్ 2023లో చేయగా, అంతకు ఆరునెలల ముందుగానే గ్రామపంచాయతీ రికార్డుల్లో ప్లాట్లను నమోదు చేశారు. పిన్నింటి శ్యామలమ్మ పేరుమీదనే 60 ప్లాట్లు గ్రామపంచాయతీ ఆన్‌లైన్‌లో నమోదుచేశారు. వీటికి సంబంధించిన ఎలాంటి ఆస్తి, నల్లా, ఇతర పన్నుల రశీదుల్లేకుండానే (అసెస్‌మెంట్) ఆన్‌లైన్‌లోకి ఎక్కడం గమనార్హం. హెచ్ఎండీఏ, గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్లను నిర్మిస్తున్నారు. వీటికి సబ్‌రిజిస్ట్రార్ యథేచ్ఛగా ప్లాట్ నెంబరువేసి ఇతరుల పేరుపై రిజిస్ట్రేషన్లు కూడా చేస్తున్నారు. ఎలాంటి లేఅవుట్ పత్రాలు లేకుండానే ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. దీంతో ఈ లేఅవుట్‌లో పన్నుల రూపంలో దాదాపు రూ.3కోట్ల మేరకు ప్రభుత్వానికి గండి పడింది. అయితే నిబంధనలు పట్టించుకోకుండానే ప్లాట్లను కొనుగోలు చేస్తున్న యజమానులు సైతం భవిష్యత్‌లో తీవ్రంగా ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.


సరైన పత్రాలపై విచారణ జరుపుతాం

బీబీనగర్‌లోని సర్వేనెంబర్ 223/ఆ లో హెచ్ఎండీఏ నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్‌ను ఏర్పాటుచేసి, ప్లాట్లను విక్రయించారన్న అంశం నా దృష్టికి వచ్చింది. ఈ లేఅవుట్‌లోని ప్లాట్లు గ్రామపంచాయతీ ఆన్‌లైన్‌లోకి నమోదు కావడంపై పరిశీలిస్తాం. వీటికి సంబంధించిన ఏమైనా పత్రాలు ఉంటే విచారణ జరుపుతాం.

– ఇంద్రాసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శి,బీబీనగర్

అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ హెచ్ఎండీఏ, గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే అక్రమంగా లేఅవుట్‌లను రూపొందిస్తున్నారు. 1992లోనే బీబీనగర్‌లోని సర్వే నెం.223లో గ్రామపంచాయతీ లేవుట్ చేసి ప్లాట్లను విక్రయించారు. అదే భూమిలో మరోసారి అక్రమ లేఅవుట్‌ను రూపొందించి ప్లాట్లను విక్రయిస్తున్నారు. గతంలో ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులు మోసపోతున్నారు. హెచ్ఎండీఏ లేఅవుట్ లేకుండానే సబ్‌రిజిస్ట్రార్ ప్లాట్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఆన్‌లైన్ ప్లాట్లను నిబంధనలకు విరుద్ధంగా నమోదు చేశారు. ఈ భూమిని 2018 అక్టోబరు 8న సేల్‌డీడ్ చేసి, 2022 అక్టోబరులో నాలా కన్వర్షన్ చేసి, ఫిబ్రవరి 2023లో ఒకేరోజు 60 ఇళ్లకు ఒకరిపైనే ఇంటినెంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అనుమతుల్లేని ఈ లేఅవుట్‌పై పూర్తి విచారణ చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చర్యలు తీసుకోవాలి.



– పిట్టల అశోక్, గ్రామస్థుడు, బీబీనగర్

కారు బోల్తా : నలుగురికి గాయాలు



వలిగొండ మండలంలో పల్టీ కొట్టిన కారు

వలిగొండ, మార్చి 24: ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి కారు బోల్తా పడిన ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. హయత్‌నగర్ కుంట్లూరుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో ఆదివారం మోత్కూరులో జరిగే తన చిన్న కుమారుడు అనుదీప్‌రెడ్డి వివాహానికి కారులో బయలుదేరారు. అంతకుముందే పెళ్లికొడుకు ఒక కారులో, మరో కారులో శ్రీనివాస్‌రెడ్డి బయలుదేరారు. వలిగొండ మండలం చిత్తాపురం స్టేజీవద్దకు రాగానే ఆకస్మాత్తుగా ఓ స్కూటీ ఎదురుగా వచ్చింది. దాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తు కారు పల్టీలు కొడుతూ సమీపంలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో శ్రీనివాస్ రెడ్డి, అతని భార్య పద్మావతి, పెద్దకుమారుడు బాలకృష్ణారెడ్డికి గాయాలు కాగా పెద్దకోడలు, కారు డ్రైవర్‌కు స్వల్పగాయలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 సిబ్బంది భువనగిరి జిల్లాకేంద్ర ఏరియా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ సలహామేరకు బాలకృష్ణారెడ్డిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. బాలకృష్ణారెడ్డి మినహా మిగిలిన వారు వివాహానికి బయలుదేరారు. స్కూటీ నడుపుతున్న వ్యక్తికి స్వల్పగాయాలు కాగా స్థానికులు కామినేని ఆస్పత్రికి తరలించారు.

దేవరకొండలో కారు బీభత్సం

దేవరకొండ: అతివేగంగా వచ్చిన కారు బీభత్సం సృష్టించింది. అదుపుతప్పిన కారు రోడ్డు పక్కన పండ్లు విక్రయిస్తున్న బండిపైకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.... హైదరాబాద్‌కు చెందిన జయజ్యోతి చంద్రకాంత్ తన కారులో (టీఎస్ 09 ఈఈ 5451) మిత్రులతో కలిసి నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీకి బయలుదేరాడు. దేవరకొండ తాటికోల్ రోడ్డు టీటీడీ కల్యాణ మండపం వద్దకు రాగానే కారు అతివేగంతో ఉండటంతో అదుపు తప్పింది. పండ్లు విక్రయిస్తున్న బండిపైకి దూసుకెళ్లింది. దీంతో పండ్లు కొనుగోలు చేస్తున్న డిండి మండలం దాసరినెమలిపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు రమావత్ మేరి(65)ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పండ్ల బండి వద్ద ఉన్న దేవరకొండకు చెందిన శారద, పెద్దలక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి.



దేవరకొండలో ప్రమాదానికి కారణమైన కారు

విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వృద్ధురాలితోపాటు గాయపడిన వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు డ్రై వర్ అతివేగమే ప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. కారు అతివేగంగా రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కారు డ్రైవర్ చంద్రకాంత్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నిర్లక్ష్యం ఖరీదు.. నిండు ప్రాణం

హైడ్రాలిక్ క్రేన్ కింద పడి బాలుడి మృతి ● కొండమల్లేపల్లి మండలం బాపూజీనగర్‌లో ఘటన



ప్రేమ్(ఫైల్)

కొండమల్లేపల్లి, మార్చి 24: ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని ఓ హైడ్రాలిక్ క్రేన్ తగిలి విగతజీవిగా మారాడు. ఆదివారం రాత్రి నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం బాపూజీనగర్‌లో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.... కొండమల్లేపల్లి మండల పరిధిలోని రామునిగుండ్లతండాకు చెందిన రమావత్ బాలు, పార్వతి దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు(2) ఉన్నారు. బాపూజీనగర్‌లో జాతీయ రహదారి పక్కన నూతన ఇంటిని నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. దేవరకొండ నుంచి కొండమల్లేపల్లికి వస్తున్న హైడ్రాలిక్ క్రేన్ ఆదివారం బాపూజీనగర్ వద్దకు వచ్చింది. రాత్రి సమయం కావడంతో పార్కింగ్ చేసేందుకు రోడ్డు పక్కకు దింపాడు. పార్కింగ్ చేస్తున్న క్రమంలో అక్కడే ఆడుకుంటున్న ప్రేమ్ (2)ను డ్రైవర్ గమనించకపోవడంతో బాలుని తల పైనుంచి వెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటి దాక కళ్ల ముందే ఆడుకుంటున్న బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు చూపరులను కంటతడిపెట్టించింది. బాలుడు ప్రేమ్ తండ్రి బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. డ్రైవర్ జితేందర్ సహానిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో 20 గొర్రెల మృత్యువాత

● సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం



గొర్రెల కళేబరాల వద్ద విలపిస్తున్న సిద్దయ్య

యాదగిరిగుట్ట రూరల్, మార్చి 24: యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో గొర్రెల మందపై కుక్కల దాడిలో సుమారు 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మండలంలోని దాతరుపల్లి ఆదివారం ఈ ఘటన జరిగింది. బాధితుడు కాల్నే సిద్ధయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రెలను గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన మందలో శనివారం రాత్రి తోలి రాగా, తెల్లారి వెళ్లి చూసేసరికి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయని, సుమారు రూ.1లక్ష వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బెల్ట్ షాపులపై దాడులు

● ముగ్గురిపై కేసు నమోదు

భువనగిరి రూరల్, మార్చి 24: యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అక్రమంగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపారు. మండలంలోని వడాయిగూడేనికి చెందిన సామల పెంటయ్య అనంతరం గ్రామానికి చెందిన హనుమంతు రేణుక, బీఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కత్తుల అరవింద్ బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


రామగిరిలో అరుదైన గుడ్లగూబ



రామగిరిలో కనిపించిన గుడ్లగూబ

నేరేడుచర్ల, మార్చి 24: సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలోని రామగిరిలో ఆదివారం అరుదైన గుడ్లగూబ కనిపించింది. మనిషి ఆకారాన్ని పోలి ఉన్న వింత గుడ్లగూబ అనారోగ్యానికి గురై ఎగరలేని పరిస్థితిలో ఉంది. రామగిరికి చెందిన కంపసాటి వెంకన్న దీనిని గుర్తించి ధాన్యపు గింజలు వేయడంతో తింటోంది. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా, దీనిని బర్న్ గుడ్ల గూబ అంటారని, ఇది కేవలం ఎడారి ప్రాంతంలో ఉంటుందని తెలిపారన్నారు. ఎడారి ప్రాంతాలు, ఆసియా, ఇండోనేషియాలోని కొన్ని ద్వీపాల్లో ఈ గుడ్లగూబ సంచారం ఎక్కువగా ఉంటుందన్నారు. కొన్నివేల కిలోమీటర్లు ప్రయాణించి అలిసిపోయి ఎగరలేని పరిస్థితిలో ఉందన్నారు. ఈ గుడ్లగూబను స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

ఐబీ ఈఈగా గంగం శ్రీనివాస్‌రెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి

నార్కట్‌పల్లి, మార్చి 24: నల్లగొండ జిల్లా నీటి పారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)గా గంగం శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల పథకం, ఉదయసముద్రం పానగల్ రిజర్వాయర్, అయిటిపాముల ప్రాజెక్టు, నల్లగొండ, నార్కట్‌పల్లి, కట్టంగూర్ గంధంవారిగూడెం, ఎస్ఎల్‌బీసీ డివిజన్ 6 పరిధిలో ఆయన ఈఈగా విధులు నిర్వర్తించనున్నారు. గతంలో ఆయన ఇక్కడ ఈఈగా పనిచేసి బదిలీపై సిద్దిపేటకు వెళ్లారు. తిరిగి ఇక్కడ బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణవెల్లెంల, ఉదయసముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు ఇన్‌చార్జిగా ప్రభుత్వ సహకారంతో నిర్మాణ పనులను వేగవంతం చేయించి 50 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

అదృశ్యమైన మహిళ బావిలో శవమై..

● హత్య చేసి పడేసినట్లు అనుమానం
● నార్కట్‌పల్లి మండలం అవురవాణిలో ఘటన



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి, (ఇన్‌సెట్‌లో) మృతి చెందిన పిచ్చమ్మ (ఫైల్)

నార్కట్‌పల్లి, మార్చి 24: రెండు రోజుల క్రితం అదృశ్యమైన మహిళ ఆదివారం బావిలో శవమై ప్రత్యక్షమైంది. ఎవరో ఆమెను దారుణంగా హత్య చేసి బావిలో పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నా రు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అవురవాణిలో ఆదివారం చోటుచేసుకుంది. అవురవాణి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముప్పిడి పిచ్చమ్మ(63) ఈ నెల 21వ తేదీన కనిపించకుండా పోయింది. దీంతో ఆమె సోదరుడు పందుల యాదయ్య ఫిర్యాదు మేరకు మహిళ అదృశ్యమైనట్లుగా కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంతలోనే ఆదివారం ఉదయం గ్రామశివారులోని ఓ రైతుకు చెందిన నీళ్లు లేని వ్యవసాయ బావిలో మహిళ శవం ఉన్నట్లుగా గమనించిన స్థానికులు ఆ సమాచారాన్ని నార్కట్‌పల్లి ఎస్ఐ అంతిరెడ్డికి అందజేశారు. తన సిబ్బందితో ఘటనాస్థలికి వచ్చి బావిలో కనిపించిన శవాన్ని బయటకు తీశారు. పరిశీలించి అనంతరం రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి పిచ్చమ్మదిగా నిర్ధారించారు. పిచ్చమ్మ మృతదేహంపై కొన్ని గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఘటనా స్థలాన్ని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ అంతిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పిడి పిచ్చమ్మకు సంబంధించి అదృశ్యమైనట్లుగా నమోదైన కేసును హత్యగా మారుస్తామని ప్రకటించారు. మృతదేహం ఉబ్బి కుళ్లిపోయేస్థితికి చేరుకుందని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలి శరీరంపై కొన్ని గాయాలు ఉండటంతో ఆమెను ఎవరో హత్య చేసి బావిలో పడేశారని అనుమానం వ్యక్తం చేశారు. పిచ్చమ్మను హత్య చేశారనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ ఘటనకు బాధ్యులుగా కొందరు అనుమానితుల పేర్లను గ్రామస్థులు చెబుతున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి త్వరలో నిందితులను పట్టుకుంటామని డీఎస్పీ శివరాంరెడ్డి చెప్పారు.

నల్లగొండలో గెలిచి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలి

● మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు

నల్లగొండ, మార్చి 24: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను గెలిచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు కంచర్ల కృష్ణారెడ్డి, క్యామ మల్లేష్ యాదవ్‌లు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నల్లగొం డ, భువనగిరి స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ సీఎం కే సీఆర్ తమ అభ్యర్థిత్వాలను ప్రకటించడానికి సహకరించిన మా జీమంత్రి జగదీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మల్లిఖార్జున్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

28న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న భూక్య మంజూనాయక్, నాయకులు

మఠంపల్లి, మార్చి 24: నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని ఈ నెల 28న మట్టపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజూనాయక్ తెలిపారు. సభ ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలో 17ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి అధిష్ఠానం కసరత్తు చేస్తోందని, నల్లగొండ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రావడానికి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్, నాయకులు బషీర్, ఆర్.అప్పారావు, నవీన్‌నాయక్, భీముడు, షేక్ కరీం, మహాలక్ష్మమ్మ, తులసీరాంనాయక్, ఎం.నాగేశ్వరరావు, ఎం.శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం



మంగళసూత్రం చూపిస్తున్న పూజారి

హుజూర్‌నగర్, మార్చి 24: ఫాల్గుణ మాసం సందర్భంగా ఆదివారం పట్టణంలోని శ్రీసీతారామ చంద్ర-శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో ఉత్సవమూర్తులకు మేళతాళాలు, హరినామ సంకీర్తనలతో పల్లకిసేవ నిర్వహించారు. నరగిరినాథుని రాఘవచార్యులు, రాజ్యలక్ష్మి దంపతులు ప్రధాన దేవాలయం, గర్భాలయ ద్వారాలకు ఇత్తడి తొడుగులను తయారు చేయించి బహూకరించడంతో పాటు, పీటలపై కూర్చొని స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. రాఘవచార్యులు దంపతులను ఈవో కొండారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో నర్సింహాచార్యులు, రంగభట్రాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, దామోదరాచార్యులు, జగన్నాథాచార్యులు, కోట సూర్యప్రకాశ్‌రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు జ్యోతి దంపతులు

కోదాడ రూరల్, మార్చి 24: మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఉన్న రుక్మిణీసత్యభామ గోదాదేవి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక కల్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు. స్వామివారికి నవకలశ స్థాపనం, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణాచార్య, దేవాలయ అర్చకుడు ముడుంబ విష్ణువర్ధనాచార్య, గ్రామ పురోహితుడు రాకేష్‌శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, జ్యోతి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు సంధ్య, నందుల శాస్త్రి, హనుమంతరావు, శ్రీధర్, లక్ష్మీనరసింహారావు, ఏడుకొండలు, సింగరయ్య ఉపేందర్ పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా చెన్నకేశవస్వామి కల్యాణం



తాళిబొట్టును చూపుతున్న అర్చకుడు

సూర్యాపేట రూరల్, మార్చి 24: సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవస్వామి దేవాలయంలో 120వ వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా ఎదుర్కోలు నిర్వహించి, బొడ్రాయి చౌరస్తాలో ఉన్న కల్యాణ మండపానికి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. కేరళ సంప్రదాయ రీతిలో భేరి చప్పుళ్లు, మహిళల కోలాటాలతో కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదివారం దేవాలయంలో హోమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ నిర్వహించిన అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ రాజాబాబురెడ్డి, ధర్మకర్త ఉమ్మెంతుల ఆహ్లాదరావు, హరిప్రసాదరావు, అర్చకులు వరదాచార్యులు, రఘువరణ్‌ఆచార్యులు, రాఘవచార్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోతె, మార్చి 24: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు



తిరుమలగిరిలో తాళాలు వేసి ఉన్న టాయిలెట్లు

స్వచ్ఛ సర్వేక్షణ్ పథకంలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకుండా తిరుమలగిరి మునిసిపాలిటీ కేంద్రంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు నిరుపయోగంగా మారాయి. నూతన మునిసిపల్ కార్యాలయం ఎదుట, తహసీల్దార్ కార్యాలయంలో ఈ టాయిలెట్లు నిర్మించారు. కొన్ని రోజులు నిర్వహించి ఆ తర్వాత వదిలేశారు. నీటి సౌకర్యం, నిర్వహణ లేక టాయిలెట్ల గదులకు తాళాలు వేసారు. దీంతో మునిసిపాలిటీ కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు, వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. మునిసిపల్ అధికారులు నీటి సౌకర్యం కల్పించి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

● దీనిపై కమిషనర్ రామదుర్గారెడ్డిని వివరణ కోరగా, టాయిలెట్ల నిర్వహణకు మునిసిపాలిటీలో సిబ్బంది కొరత ఉందన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు.

● తిరుమలగిరి

'క్షయ' నివారణకు అందరూ పాటుపడాలి

ఐఎంఏ మాజీ అధ్యక్షుడు రమేష్‌చంద్ర, డాక్టర్ మామిడి నరేష్



క్షయవ్యాధి నివారణ అవగాహన 2కేరన్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌చంద్ర, డాక్టర్ నరేష్

సూర్యాపేటటౌన్, మార్చి 24: క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ పాటు పడాలని జిల్లా కేంద్రానికి చెందిన వెన్నెల ఆసుపత్రి డాక్టర్ మామిడి నరేష్, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌చంద్ర అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఆదివారం వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు నుంచి చేపట్టిన 2కె రన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. క్షయ వ్యాధిని గుర్తించిన వెంటనే వైద్యుల సలహా మేరకు చికిత్స తీసు కుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేసిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరు నెలల చికిత్సతో క్షయ రోగులు పూర్తి ఆరోగ్యవంతులుగా మారే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షయ వ్యాధి గ్రస్థులకు నెలకు పోషణ కింద రూ.500ఇస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 20వేల మందికి పైగా క్షయ వ్యాధి బారినపడు తున్నారని, లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధిని పూర్తిగా నాశనం చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, దయాకర్, సిబ్బంది నాగరాజు, రవి, శివ, నజీర్, శ్రీకాంత్, చైతన్య, సాయి పాల్గొన్నారు.

'నమో డ్రోన్ దీదీ' పథకంతో ఆర్థిక చేయూత



ఫణిగిరి గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఉచితంగా డ్రోన్‌ను అందజేస్తున్న పీపీఎల్ కంపెనీ ప్రతినిధులు

నాగారం, మార్చి 24: మహిళలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రవేశపెట్టిన 'నమో డ్రోన్ దీదీ' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పారదీప్ పాస్ఫేట్ కంపెనీ లిమిటెడ్ జాయింట్ జనరల్ సెక్రటరీ పారఖ్ హుస్సేన్ అన్నారు. ఈ పథకం క్రింద డ్రోన్ పైలట్ శిక్షణ పూర్తిచేసుకున్న 12మంది డ్వాక్రా మహిళలకు తొలివిడతలో ఆదివారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో ఎరువులు, పురుగుమందుల పిచికారీ కోసం డ్రోన్‌ను కంపెనీ ప్రతినిధులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయడానికి వీలుగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం అమలుకు ఎంపికైన పీపీఎల్ కంపెనీ జిల్లాలో మొదటగా ఫణిగిరి గ్రామంలో మహిళలకు డ్రోన్‌ను అందజేసిందన్నారు. కార్యక్రమంలో పీపీఎల్ కంపెనీ ప్రతినిధులు జీఎల్ లక్ష్మికిషోర్, బి.వెంకటప్రవీణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతోనే ఎండుతున్న పైర్లు



రాఘవాపురం క్రాస్‌రోడ్ వద్ద ఎండిన వరి పైరును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, మార్చి 24: కాంగ్రెస్ ప్రభుత్వ ఆసమర్థతతోనే రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో వరి పైర్లు ఎండిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవాపురం క్రాస్ రోడ్డు, భల్లుతండ, మోతె గ్రామాల్లో నీరు లేక ఎండిన వరి పైర్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎస్సారెస్పీ ఫేజ్-2 ద్వారా నీరు అందిస్తామని ప్రభుత్వం చెప్పడంతోనే రైతులు వరి సాగు చేశారన్నారు. కాల్వలో నీరు రానందున పైర్లు పూర్తిగా ఎండిపోయాయని అన్నారు. ప్రభుత్వం నీటిని ఇవ్వనందున రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో భూములు జాలువారితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోను కరువుతో రాష్ట్రం అల్లాడుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్లు కుంగడాన్ని సాకుగా చెబుతూ నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులు చేయడం తగదన్నారు. కోదాడ నియోజకవర్గంలో గత పదేళ్లలో ఒక్క ఎకరం కూడా ఎండిన దాఖలాలు లేవన్నారు. నేడు రాష్ట్రమంతా కరువుతో అల్లాడుతోంద న్నారు. ఎండిన ప్రతి ఎకరం పైరుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, లేనట్లయితే రైతులతో కలిసి రోడ్లపై ధర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, రాఘవాపురం ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నూకల శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా గాంధీ, గంగులు, కోటేష్, మిక్కిలినేని సతీష్, షేక్ జానీపాషా, బత్తిని కనకయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జర్నలిస్టు నాయకుడు అప్పిరెడ్డి

అనంతగిరి, మార్చి 24: ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి అన్నారు. ఆదివారం త్రిపురారంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ అనంతగిరి మండల శాఖ సమావేశం తూములూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అప్పిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలన్నారు. నూతనంగా జర్నలిస్టు వృత్తిలోకి వస్తున్న యువకులు ఆవేశంతో కాకుండా ఆలోచనతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల ఇవ్వాలని కోరారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు సానుకూలంగా ఉందన్నారు. సమావేశంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా నాయకులు నరేందర్, హరినాథ్‌బాబు, మురళి, దశరథరెడ్డి, మల్లం వెంకటేశ్వర్లు, నరేష్, రహీం, సైదులు, రవి, వీరన్ననాయక్, వీరబాబు, రవీందర్, వినోద్, మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

స్వాముల కల్యాణం సందర్భంగా ఆకట్టుకున్న కోలాటం



కోలాటం ఆడుతున్న భక్తులు

మోతె, మార్చి 24: మండల కేంద్రంలో ఉన్న శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వాముల ఆలయంలో కల్యాణాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వాముల ఉత్సవ విగ్రహాలను ప్రభబండ్లపై ఊరేగించారు. 2002-03బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కల్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోలాటాలు, భజనలు, క్రీడా పోటీలు నిర్వహించారు. కల్యాణోత్సవానికి మునగాల, నడిగూడెం మండల ప్రజలు తరలివచ్చారు. అనంతరం స్వామివార్లకు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పగడాల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెట్టు అలివేలునారాయణరెడ్డి, ఎంపీటీసీ పగడాల విద్యావతి, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

గ్రీన్ ఒలంపియాడ్‌లో 'తేజ' విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్, మార్చి 24: గ్రీన్ ఒలంపియాడ్‌లో మండలంలోని కొమరబండ తేజ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించడానికి ది ఎనర్జీ రీసోర్స్ ఆఫ్ ఇండియా, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గ్రీన్ ఒలంపియాడ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది నవంబరు రెండో తేదీన నిర్వహించిన గ్రీన్ ఒలంపియాడ్ పోటీల ఫలితాలను ఆదివారం ప్రకటించానన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినీవిద్యార్థులకు ధ్రువపత్రాలు అందించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ సరాసరిలో తమ విద్యాలయం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

'టెట్' పరీక్ష ఫీజును తగ్గించాలి

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 24: ప్రభుత్వం ఇటీవల పెంచిన 'టెట్' పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి యం.చందర్‌రావునాయక్ కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 'టెట్' ఫీజును పెంచి లక్షల మంది విద్యార్థులపై భారం మోపడం సరికాదన్నారు. పెంచిన ఫీజును తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో విలాస్, కోటేశ్వరరావు, శ్యాం, సాయి, మధు, ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మట్టల పండుగ

నాగారం, మార్చి 24: మండలంలో ఆదివారం మట్టల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో వర్ధమానుకోట, ఫణిగిరి, ఈటూరు, పేరబోయినగూడెం గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నారులు, మహిళలు మట్టలను పూలతో అలంకరించి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిషప్ రత్నాకర్, పాస్టర్లు ఆశోక్, ముదిగొండ లాజర్, ఉయ్యాల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

బార్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

హుజూర్‌నగర్, మార్చి 24 : హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్యకు ఆదివారం హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఈడ్పుగంటి సుబ్బారావు, వంగవేటి రామారావు, అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి, మార్చి 24: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని స్థానిక విచారణ గురువు మార్టిన్ పసల అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శుభవార్త చర్చి అవరణలో శుభోదయ యువజన సంఘం, చర్చి ఫాదర్, పెద్దల సహకారంతో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో సంతాన్య సాఫల్య పరీక్షలు, ఇతర సాధారణ పరీక్షలను హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సంయుక్తారెడ్డి, రాయ సింధుజ నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరానికి 100మంది మహిళలు హాజరయ్యారని యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫాదర్ ఇన్నారెడ్డి, సిస్టర్ రూబిన్, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, గాలి చిన్నపరెడ్డి, అల్లం ఇన్నారెడ్డి, గాదె సుజాత, యువజన సంఘం సభ్యులు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

అలీముద్దీన్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న అలీముద్దీన్

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 24: జిల్లా కేంద్రానికి చెందిన ఆల్‌ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు షేక్ అలీముద్దీన్‌కు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నిర్వాహకులు డాక్టరేట్‌కు అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్‌ను అలీముద్దీన్ అందుకున్నారు. సోషల్ సర్వీసెస్, యూత్ డెవలప్‌మెంట్, లిటరేచర్ విభాగంలో తనకు డాక్టరేట్ వచ్చిందని అలీముద్దీన్ తెలిపారు.

రక్తదానం చేసి పేదలను ఆదుకోవాలి

హుజూర్‌నగర్, మార్చి 24: రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని డీఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు దగ్గుపాటి బాబూరావు కోరారు. తిమ్మారెడ్డిగూడెంకు చెందిన లావణ్యకు ఆదివారం పట్టణానికి చెందిన తిరుపతి 'ఓ' నెగిటివ్ బ్లడ్‌ను అందజేశారు. కార్యక్రమంలో జానీ, ముల్కలపల్లి రాంబాబు, గోపి, మార్క్స్ పాల్గొన్నారు.

బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవవీరులు

కోదాడ రూరల్, మార్చి 24: విప్లవవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలంలోని కొమరబండ గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. విప్లవ వీరుల స్ఫూర్తిగా నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో మద్దెల వెంకన్న, ప్రతాప్, కామళ్ల సైదులు, జానయ్య, మద్దెల ఆశోక్, రాజారావు, అనంతరావు, శంకర్, బుచ్చిబాబు, శ్రీను, సింహాద్రి, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం వర్ధంతి రేపు

సూర్యాపేట టౌన్, మార్చి 24: జిల్లా కేంద్రంలో ఈనెల 26వ తేదీన జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని విజయవంతం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, పేదల కోసం కృషి చేసిన ధర్మభిక్షం చిరస్మర ణీయుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దొరెపల్లి శంకర్, చామల ఆశోక్‌కుమార్, నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

29న ఏపూర్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సభ

ఆత్మకూర్(ఎస్), మార్చి 24: మండలంలోని ఏపూర్ గ్రామంలో ఈ నెల 29న భగత్‌సింగ్ వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండలం లోని ఏపూర్ గ్రామంలో వర్ధంతి సభ కరపత్రాలను గ్రామస్థులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పిడమర్తి భరత్, రవి, సుధగాని రవిగోపాల్, కుంట రవి, కొరివి భరత్, వెంకన్న పాల్గొన్నారు.

ఇసుకను ఉచితం చేయడం అభినందనీయం

నూతన్‌కల్, మార్చి 24: రాష్ట్రంలో ప్రజలకు అవసరమయ్యే ఇసుకను ఉచి తంగా తీసుకువెళ్లడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుల ఆశోక్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుక దళారుల చేతిలో ఉన్నందున సామన్య ప్రజలకు ఇళ్ల నిర్మాణ ఖర్చు పెరిగిందన్నారు. ప్రజాపాలనలో ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లడానికి అనుమతి ఇవ్వడం ప్రజలకు వరంలాంటిదని అన్నారు. సమావేశంలో మోహన్, గంగయ్య, చిరంజీవి, మహేష్, సికిందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అన్నమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

మఠంపల్లి, మార్చి 24: మండలంలోని చెన్నాయిపాలెం గ్రామ అంగన్‌వాడీ టీచర్ గుర్రం అన్నమ్మ అకాల మృతి సీఐటియూ అనుబంధ సంఘానికి తీరని లోటని, ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియా అన్నారు. ఆదివారం చెన్నాయిపాలెం గ్రామంలో నిర్వహించిన అన్నమ్మ సంతాప సభలో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, వితంతువులకు సేవలం దించిన అన్నమ్మ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నివాళులర్పించినవారిలో రూపావత్ నీలా, గుర్రం లింగమ్మ, మంజుల, సంతోష్, కుమారి, సుధారాణి, నాగమణి, ఉషారాణి, ధనలక్ష్మి, నాగలక్ష్మి, కమల, కవిత, సరోజని, పద్మావతి, పార్వతి ఉన్నారు.

27, 28తేదీల్లో రాష్ట్ర స్థాయి కోలాటం పోటీలు

మునగాల రూరల్, మార్చి 24: మండలంలోని రేపాల గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయి కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.20,116, ద్వితీయ బహుమతి రూ.15,116, తృతీయ బహుమతి రూ.10,116, చతుర్థ బహుమతి రూ.5,116లు ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న బృందాలు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. వివరాలకు సెల్ నెం. 9505826769, 9505533084 సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడు చంద్రమౌళి మృతి



చంద్రమౌళి మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నూతన్‌కల్, మార్చి 24: మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చౌగాని చంద్రమౌళి(70) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృతదేహంపై తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి మాట్లాడారు. చంద్రమౌళి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు దరిపెల్లి వీరన్న, సురిగి రామచంద్రు, వీరబోయిన వెంకన్న, వెంకటమల్లు, గంగయ్య, ఎర్రయ్య, అవిలయ్య, మల్సూర్, సతీష్, మహేష్ తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నూతన్‌కల్, మార్చి 24: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సంగినేని ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, మహేశ్వరం చంద్రకళ, వెంకటయ్య, బొడ్డుపల్లి అంజయ్య, ఇమ్మారెడ్డి, రాజబహదూర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మహనీయుల పేర్లు పెట్టాలి

సూర్యాపేటటౌన్, మార్చి 24: జిల్లా కేంద్రంలో మునిసిపల్ కార్యాలయలకు వెళ్లే రోడ్లకు అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం పేర్లను పెట్టాలని విగ్రహాల పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు జి.యల్లయ్య మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని అంబేడ్కర్, జగ్జీవన్‌రాం సెంటరులో పిచ్చిమొక్కలు పెరగడంతో పాటు ఇరువైపులా ఇష్టానుసారంగా తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం సరికాదన్నారు. ఏప్రిల్ నెలలో అంబేడ్కర్, జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాలు ఉన్నందున ఈ సెంటర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తుగా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

నేరేడుచర్ల, మార్చి 24: నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాన్‌పహాడ్ రోడ్డులో టైలర్‌గా పనిచేస్తున్న షేక్ బషీర్‌కు గొడుగు అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల, గరిడేపల్లి మండల కేంద్రాల్లోని చిరు వ్యాపారులకు రూ.20వేల విలువైన గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు యడవెల్లి సత్యనారాయణరెడ్డి, జిలకర రామస్వామి, బట్టు మధు, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాసరావు, వల్లూరి శ్రీనివాస్, వెంకటరెడ్డి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.